క్లుప్తంగా

కనుల పండువగా రామయజ్ఞం



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

జన్నారం: మండలంలోని కలమడుగులో హనుమాన్ భక్తులు భక్తి శ్రద్ధలతో రామయజ్ఞాన్ని నిర్వహించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖాశ్యాంనాయక్ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ భక్తులతో మాట్లాడారు. ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్నదాన కార్యక్రమం కోసం రూ.10వేలు ఆమె విరాళంగా అందజేశారు. ఆలయ పూజారి రాజనరేంద్ర ఆధ్వర్యంలో హన్మాన్ భక్తులు హోమం కాల్చగా రామ నామస్మరణలతో పరిసర ప్రాంతాలు మారుమ్రోగాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సదేశ్‌కుమార్, హన్మాన్ భక్తులు అంజి, శ్రీనివాస్, రవి, శంకర్ పాల్గొన్నారు.

ఇంటర్‌లో 'విజన్' విజయదుందుభి

మంచిర్యాలఅర్బన్: ఇంటర్ ఫలితాల్లో విజన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జిల్లాలో ఉత్తమ ర్యాంకులు సాధించిన వివరాలను కళాశాల యాజమాన్యం ప్రకటించింది. ఎంపీసీ విభాగంలో 470మార్కులకు నజ్రీన్ 464 మార్కులు, అక్విలా సుల్తానా 462, అభిరామ్ 460, శ్రీమాన్‌సాయి459, సాన్యతబస్సుమ్ 454, శ్రీ శాంత్ 450మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో 440మార్కులకుగాను అయేశ పర్‌హీన్ 427, సాయి రీషిక 427, దివ్యశ్రీ 422, ఎంఈసీ, సీఈసీ విభాగంలో 500మార్కులకు గాను వి.లక్ష్మణ్ 467, దీపికా 459, సాయి సాహితీ457, మార్కులు సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు పల్లె భూమేష్, ఎం.మల్లారెడ్డి, భావనరుషి, సంపత్, డీస్ రవికుమార్, అధ్యాపకులు అభినందించారు.

రేపు మెగా జాబ్‌మేళా



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పల్లెభూమేష్

మంచిర్యాలఅర్బన్: స్థానిక శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో ఈ నెల 11న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాలల చైర్మన్ పల్లె భూమేష్ తెలిపారు. జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలా మంది యువత ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న వారికి జాబ్‌మేళా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బీఎస్సీ, బీకాం, బీఏ, బీటెక్, ఎంబీఏ చేసిన విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, శ్రీరామా, ముత్తూట్ ఫైనాన్స్‌తో పాటు మరిన్ని సంస్థలు జాబ్‌మేళాకు వస్తున్నాయని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అనిత ఠాకూర్, ట్రైనర్ హరికృష్ణ, ప్లేస్మెంట్ స్పెషల్ డ్రైవ్ ఇన్‌చార్జి సమ్మయ్య, సతీష్, రాజేందర్ పాల్గొన్నారు.

నర్సరీ సందర్శన



మొక్కలు పరిశీలిస్తున్న లక్ష్మీనారాయణ

తాండూర్: ఎండ తీవ్రతకు మొక్కలు ఎండిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జెడ్పీ డెప్యూటీ సీఈఓ లక్ష్మీనారాయణ సూచించారు. మండలంలోని కిష్టంపేట నర్సరీని మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. నర్సరీలో షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలని, జర్మినేషన్ రాని సంచుల్లో వేరే మొలకలు నాటాలని, నర్సరీ నిర్వహణ మెలకువలను విధిగా పాటించాలని ఆదేశించారు.ఆయన వెంట ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో సత్యనారాయణ, కిష్టంపేట పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి ఉన్నారు.

అవయవదానానికి అంగీకారం

కాసిపేట: మండలంలోని దేవాపూర్‌కు చెందిన ఓరియంట్ సిమెంట్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్(ప్రాసెస్) జి.సతీష్‌రెడ్డి అవయవదానానికి ముందుకొచ్చి మంగళవారం ఒప్పంద పత్రాలపై సంతకం చేశారు. తన మరణానంతరం నేత్రదానం, అవయవదానానికి ముందస్తు ఒప్పందపత్రాలపై సంతకం చేసి సోపతి వెల్ఫేర్ సొసైటీ జైపూర్ అధ్యక్షుడు భీం పుత్ర శ్రీనివాస్ జలంపెల్లి ద్వారా సదశయ ఫౌండేషన్‌కు అందించారు.

ప్రభుత్వ కళాశాలల హవా



బేనహిన్ | శ్రావ్య | వైష్ణవి | ఉషారాణి | మౌనిక | సరస్వతి | మనికంఠ

- ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థులు

ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

దండేపల్లి: మండలంలోని లింగాపూర్ మోడల్ స్కూల్లో మొదటి సంవత్సరంలో 116మంది విద్యార్థులకు గాను 108మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 93శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 104మంది విద్యార్థులకు 95మంది ఉత్తీర్ణత సాధించి 91శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో సిరిసిల్ల బేనహిన్ 457మార్కులు, గుర్రాల సాధ్విక 453, బైపీసీలో గుర్రాల అశ్రిత 416, గందం చరణ్ తేజ 413 మార్కులు సాధించారు. సీఈసీలో బూసారపు శ్రావ్య 438, బానవత్ వెన్నెల 393 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో జెలికె అనూష 979మార్కులు, తెనాలి లౌక్య 975, బైపీసీలో బానవత్ సిద్దార్థ నాయక్ 981, గోపతి అఖిల 977మార్కులు సాధించగా, సీఈసీలో ఇష్టవేని వైష్ణవి 938, దయ్యాల తేజశ్రీ 891 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ అనీలా తెలిపారు.

దండేపల్లి ప్రభుత్వ జూనియర్‌కాలేజీలో..

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 96మంది విద్యార్థులకు 56మంది ఉత్తీర్ణత సాధించి 58శాతం ఉత్తీర్ణతను నమోదు చేశారు. ద్వితీయ సంవత్సరంలో 108మంది విద్యార్థులకు గాను 97మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 90శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శోభ తెలిపారు. ప్రతిభ సాధించిన వారిలో ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో మనికంఠ 461 మార్కులు, రమ 404, బైపీసీలో జగదీష్ 409, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వైష్ణవి 961, బాగ్యలక్ష్మి 959, ఉషారాణి 953, బైపీసీలో మౌనిక 915, శ్రేయ 894, సీఈసీలో స్రవంతి 756 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు.

కోటపల్లిలో...

కోటపల్లి: స్థానిక మోడల్ జూనియర్ కళాశాల 51శాతం ఉత్తీర్ణత సాధించింది. మోడల్‌స్కూల్‌లో ఇంటర్ సెకండియర్ నుంచి 127మంది పరీక్ష రాయగా 55 మంది ఉత్తీర్ణులు కాగా, మొదటి సంవత్సరం నుంచి 111మంది విద్యార్థులు పరీక్ష రాయగా 53మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ ఎంపీసీ విభాగంలో మధుసూధన్ 908/1000, బైపీసీ విభాగంలో సుష్మిత 949/1000, తబస్సుమ్ కటూన్ 937/1000, మొదటి సంవత్సరంలో కే. శిరీష 415/470, బైపీసీ విభాగంలో ప్రవళిక 380/440, కే.మమత 373/440 సాధించారు.

జైపూర్‌లో 72 శాతం ఉత్తీర్ణత

జైపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 72శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వీరస్వామి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 114మంది విద్యార్థులకు 96మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ప్రథమ సంవత్సరంలో 90మంది విద్యార్థులకు 49మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో దరావత్ అఖిల 933, బైపీసీలో గోలెం రాజమణి 871మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఇ.వరలక్ష్మి 398, బైపీసీలో పి.మహేంద్రా భూపతి 400మార్కులతో టాపర్స్‌గా నిలిచారు.

కాసిపేటలో 88శాతం...

కాసిపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 88శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 95మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 90మంది, మొదటి సంవత్సరంలో 79మంది రాయగా 65మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్‌లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వంద శాతం, మొదటి సంవత్సరంలో 96శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్‌స్కూల్లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 73మందికి 64 మంది ఉత్తీర్ణత సాధించి 87.67శాతం, మొదటి సంవత్సరంలో 51మందికి 43మంది ఉత్తీర్ణత సాధించి 84.31శాతం ఉత్తీర్ణత సాధించారు.

మందమర్రిలో అమ్మాయిలదే హవా



దీపిక | రుక్సాన | మాధవి

మందమర్రిరూరల్: మందమర్రి మోడల్ స్కూల్లో అమ్మాయిలదే హవా కొనసాగింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 127మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 105మంది విద్యార్థులు పాసయ్యారు. వివిధ గ్రూపుల్లో అత్యధిక మార్కులు సాధించిన వారిలో ఎంపీసీలో ఎం.దీపిక 981/1000, బి.మైత్రి శ్రీ 977/1000, బి.సురేష్ 976/1000, ఎస్.జాహ్నవి 971/1000, బైపీసీలో ఎస్.మాదవి 964/1000, ఎండీ రుక్సానా 964/1000, బి.శర్వాని 963/1000, జి.ఐశ్వర్య 962/1000, సీహెచ్ క్రీస్తుమణి 961/1000, సీఈసీలో వి. హంసిక 957/1000, ఎం హజ్మా 952/1000, ఎంఈసీలో వై.యశ్వి, 964/1000, డి.రవళి 958/1000 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి తెలిపారు. ఇంటర్ ఫస్టియర్‌లో 112మంది విద్యార్థులు పరీలు రాయగా 94మంది పాసయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 72శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మునిగంటి కృష్ణయ్య తెలిపారు.

975 మార్కులు సాధించిన అశ్రిత

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ విద్యార్థిని కాల్వల అశ్రిత ఇంటర్‌లో 975మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. తండ్రి ఓరియంట్ సిమెంట్ కంపెనీలో రోజువారి కూలీగా పని చేస్తున్నాడు.

జన్నారంలో...

జన్నారం: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన నర్మద, సోఫియాలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. కేజీబీవీ కళాశాలకు చెందిన విద్యార్థులు 11మంది పరీక్షలు రాయగా, ఏడుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపాళ్లు అభినందించారు.

సంక్షిప్త వార్తలు

ఘనంగా బీఎస్‌రెడ్డి వర్ధంతి

బెల్లంపల్లి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు దివంగత భీంరెడ్డి నర్సింహారెడ్డి (బీఎస్‌రెడ్డి) వర్ధంతిని మంగళవారం బెల్లంపల్లిలో ఎంసీపీఐ(యూ)పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఎస్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు.

పారిశుధ్య కార్మికుల సమ్మె విరమణ

జన్నారం: తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మెను మంగళవారం ముగించారు. ఈ మేరకు విరమిస్తున్నట్లు ఎంపీడీవో అరుణరాణికి వినతిపత్రం అందజేశారు.

పిడుగుపాటుకు గొర్రెలు మృతి

భీమిని: మండలంలోని చిర్రం రాజయ్యకు చెందిన గొర్రెలు సోమవారం రాత్రి పిడుగు పడటంతో 25గొర్రెలు మృతి చెందాయి. సుమారు రూ.2లక్షల వరకు విలువ ఉంటుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

మోకాళ్లపై కూర్చుని సమ్మె

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీవోఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం నాటికి ఇరవై మూడో రోజుకు చేరుకుంది. వీవోఏలు మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.

శ్రమశక్తి అవార్డు గ్రహీతకు సన్మానం

మంచిర్యాలటౌన్: రాష్ట్ర ప్రభుత్వం అందించిన శ్రమశక్తి అవార్డు గ్రహీత పెట్టం లక్ష్మణ్‌ను మంగళవారం సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు.

ఘనంగా హనుమత్ మహా యజ్ఞం

శ్రీరాంపూర్: లోక కళ్యాణార్థ్యం నస్పూర్ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాముల ఆధ్వర్యంలో మంగళవారం శ్రీరామ సహిత హనుమత్ మహాయజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ పురోహితులు ఎం.ఫణికుమార్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా అధిక సంఖ్యలో స్వాములు, భక్తులు హాజరయ్యారు.

దొనబండలో వైద్య శిబిరం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం దొనబండ గ్రామంలో మంగళవారం తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీఎస్‌సీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్మిక శాఖా లేబర్ గుర్తింపు కార్డులు ఉన్న కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఉచిత వైద్యం అందిస్తుందని తెలిపారు.

ఐక్యవేదిక నాయకుల ధర్నా

పాతమంచిర్యాల: బీపీ మండల కమిషన్ సిఫారసులను ప్రభుత్వం అమలు చేయాలని బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు.

సింగరేణి ఉద్యోగి కుమార్తెకు రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంక్



సంయుక్తను సన్మానిస్తున్న జీఎం సంజీవరెడ్డి

నస్పూర్: శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో ఐటీ విభాగం హెచ్‌డీఓగా విధులు నిర్వర్తిస్తున్న గొల్లాల శ్రీనివాస్ కుమార్తె గొల్లాల సంయుక్త ఇంటర్మీడియేట్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఎంఈసీ విభాగంలో 500మార్కుల కు గాను 494మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంలో జరిగిన కార్యాలయంలో జీఎం సంజీవరెడ్డి సంయుక్తను శాలు వాతో సన్మానించి ఆమెను అభినందించారు.

బొగ్గుబాయి వార్తలు

నూతన సివిల్ జీఎంకు సన్మానం

శ్రీరాంపూర్: సింగరేణి నూతన కార్పొరేట్ సివిల్ జీఎంగా నియమించబడ్డ టీ.సూర్యనారాయణను మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా అధికారులు సన్మానించారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాల్లో సూర్యనారాయణను ఏరియా జీఎం సంజీవరెడ్డి, ఇతర అధికారులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఆర్కే5 గనిలో కార్మికులకు పదోన్నతులు

శ్రీరాంపూర్: ఆర్కే 5 గనిలో యాక్టింగ్‌ల ఆధారంగా పలువురు కార్మికులకు పదోన్నతులు కల్పించారు. గనిపై మంగళవారం జరిగిన కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ ఏవీ రెడ్డి చేతుల మీదుగా 29మందికి పదోన్నతులు అందించారు. కార్యక్రమంలో గని మేనేజర్ అబ్దుల్‌ఖాధీర్, రక్షణాధికారి శివయ్య, సంక్షేమ అధికారి రణదీప్‌గౌడ్, అసిస్టెంట్ మేనేజర్ మదునయ్య, పిట్ ఇంజనీర్ రాధాకృష్ణ, పిట్ సెక్రెటరీ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


'నేతల సన్మానాల పేరుతో సమయం వృథా'

శ్రీరాంపూర్: శ్రమశక్తి అవార్డులు తీసుకున్న టీబీజీకేఎస్ నేతలను గనులపై అధికారులు సన్మానిస్తూ కంపెనీ సమయం వృథా చేస్తున్నారని హెచ్ఎమ్మెస్ శ్రీరాంపూర్ బ్రాంచీ సెక్రెటరీ తిప్పారపు సారయ్య, కేంద్ర ఉపాధ్యక్షుడు అనిల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ అయిన కార్మికులను సన్మానించే క్రమంలో కార్మికుల డ్యూటీలు నిమిషం లేటు కాకుండా గనుల్లోకి దింపే అధికారులు, టీబీజీకేఎస్ నేతలకు మాత్రం గంటల తరబడి సన్మానాలు చేస్తూ సమయం వృథా చేసి ఉత్పత్తికి నష్టం చేస్తున్నారన్నారు. వీరికి అధికారులు ఎందుకు సన్మానం చేస్తున్నారు. దీనికి అధికారికంగా అనుమతి ఉందా చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎంవీటీసీలో ఆర్వో ప్లాంట్

మందమర్రిరూరల్: ఏరియాలోని పాలచెట్టు సమీపంలో గల ఎంవీటీసీలో మంగళవారం 500లీటర్ల ఆర్వో ప్లాంట్‌ను ఏరియా జనరల్ మేనేజర్ మోహన్‌రెడ్డి ప్రారంభించారు. సింగరేణి ఉద్యోగులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

'ప్రజా సమస్యలపై పోరాడుతాం'



నినాదాలు చేస్తున్న సీపీఐ నాయకులు

బెల్లంపల్లి: ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధి పెద్దనపల్లి బస్తీ, రైల్వే స్టేషన్ ఏరియా తదితర ప్రాంతాల్లో మంగళవారం ప్రజా పోరుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా పోరుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఘనస్వాగతం పలికి ఆశీర్వదించారన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని మండిపడ్డారు. సమస్యలు ఉన్నంత వరకు పోరాటాలు ఆగవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పల్లె నర్సింహ, నాయకులు చిప్ప నర్సయ్య, బొల్లం పూర్ణిమ, మేకల దాసు, ఎం.రాజేశం, ఎల్తూరి శంకర్, జీసీ మాణిక్యం, అక్కెపల్లి బాపు, ఆడెపు లక్ష్మీనారాయణ, కె.రాజేష్, బియ్యాల ఉపేందర్, ప్రశాంత్, భరత్, సాలిగామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ముగింపు

ప్రజా పోరుయాత్ర బుధవారం ముగుస్తుందని లక్ష్మణ్, చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మాట్లాడారు. యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. ముగింపు యాత్రను పురస్కరించుకుని బెల్లంపల్లి కాంటా చౌరస్తాలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహ, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఇంటర్ ఫలితాల్లో 'మిమ్స్' విజయకేతనం



పి. రోహిత్ | ఎస్. వర్షిణి | పి. లిఖిత | కె. వైష్ణవి | కె. లోహిత

మంచిర్యాలఅర్బన్: పట్టణంలో మిమ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియేట్ ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. ప్రథమ, ద్వితీయ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ టి.శ్రీనివాస్ రాజు, ప్రిన్సిపల్ పి.శైలజ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000మార్కులకు గాను పి.రోహిత్ 987మార్కులు, ఎస్. వర్షిణి 984మార్కులు, జీ. మంజుల 984మార్కులు, బి.సత్య తేజ 982మార్కులు, బైపీసీ విభాగంలో 1000మార్కులకు గాను జీ. కావ్య 989మార్కులు, టి సాయి సంజన 984మార్కులు, సీఈసీ విభాగంలో 1000మార్కులకు గాను ఎం.హేమలత 979మార్కులు సాధించారని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470మార్కులకు గాను పి. లిఖిత 465మార్కులు, కే వైష్ణవి 465మార్కులు, కే లోహిత 465మార్కులు, పి అక్షిత 464మార్కులు, జీ.అరవింద 464మార్కులు, కే.నిఖిత 464మార్కులు, బైపీసీ విభాగంలో 440మార్కులకు గాను డి.సాయి ప్రత్యూష 431మార్కులు, అతియాతుల్ హది 431మార్కులు సాధించారని, ఇంతటి గొప్ప విజయాన్ని సాధించిన విద్యార్థులందరినీ కళాశాల డైరెక్టర్స్ ఉపేందర్ రెడ్డి, పి.శ్రీధర్ రావు, విజయ్‌కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.

'ప్రతిభ' విద్యార్థుల ప్రభంజనం



చొప్పదండి జీవన | ఎస్‌కే. ఇర్ఫాన్ | ఎం. తేజస్విని | కె. అశ్విత | అరె. లక్ష్మీ ప్రసన్న

మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో విజయ ఢంకా మోగించారు. ప్రిన్సిపల్ ఆర్.మహేందర్ మాట్లాడుతూ.. మా కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారన్నారు. ఇంటర్మీడియేట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం 1000మార్కులకు గాను సీహెచ్ జీవన 985 మార్కులు, ఎస్‌కే ఇర్ఫాన్ 984మార్కులు, ఎస్.అక్షయ 983మార్కులు, ఎస్.శ్రీజ 982మార్కులు, జీ.సాత్విక్ 980మార్కులు సాధించారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000మార్కులకు గాను ఏ.లక్ష్మీప్రసన్న 985మార్కులు, ఎ.సాయికీర్తన 984 మార్కులు, జి.నయన శ్రీ 984మార్కులు, సీఈసీ విభాగంలో 1000మార్కులకు గాను సీహెచ్ పావని 946మార్కులను సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470మార్కులకు గాను ఎం.తేజస్విని 465మార్కులు, కే.అశ్విత 463మార్కులు, పి.కావ్య 462మార్కులు, పి.శ్రీరామ్ కౌషిక్ 461మార్కులు, పఠాన్ అస్మా 459మార్కులు, ఇ.శ్రీహిత 455మార్కులు, బైపీసీ విభాగంలో 440మార్కులకు గాను ఎం.అభిరామ్ 419మార్కులు, వై.కళ్యాణి 418మార్కులు, సీఈసీ విభాగంలో 500మార్కులకు గాను ఎస్.సాహిత్య 463మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు నిలబెట్టినందుకు ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

'ఎస్ఆర్ఆర్' కళాశాల విద్యార్థుల ప్రతిభ



ఎగ్గే రాజేశ్వరి | మెరుగు శృతి | బూర్ల మల్లీశ్వరి | మిర్యాల సాయితేజ | సానియాభాను

మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియేట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచినట్లు కళాశాల కరస్పాండెంట్ పి.మల్లేష్, ప్రిన్సిపల్ ఆర్.శ్రీనివాస్‌లు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000మార్కులకు గాను ఎగ్గే రాజేశ్వరీ 989మార్కులు, బైపీసీలో మెరుగు శృతి 953మార్కులు, సీఈసీ విభాగంలో 1000మార్కులకు గాను బూర్ల మల్లేశ్వరీ 947మార్కులను సాధించారని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470మార్కులకు గాను మిర్యాల సాయితేజ 462మార్కులు, బైపీసీలో 440మార్కులకు గాను ఎస్‌కే సానియా భాను 423మార్కులు, సీఈసీ లో 500 మార్కులకు గాను రాగుల సాయిచరణ్ 467మార్కులు సాధించారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్స్ ఎస్.మానయ్య, శ్రీకర్, అధ్యాపక బృందం అభినందించారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి

- డీఈవో యాదయ్య



మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

దండేపల్లి: మనఊరు–మనబడి పనులు గడువులోగా పూర్తి చేయాలని డీఈవో యాదయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 'మనఊరు–మనబడి'కి ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎసెమ్సీ చైర్మన్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనుల ప్రగతిపై ఆరా తీశారు. పాఠశాలలు తెరిచేలోగా పనులు పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. పలువురు సర్పంచ్‌లు, గుత్తేదారులు చేసిన పనులకు బిల్లులు రావడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా బిల్లులు వచ్చేలా చూస్తామని అధికారులు తెలిపారు. ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, ఎంపీడీవో మల్లేశం, ఎంఈవో రవీందర్, పీఆర్‌ఏఈఈ విక్రమ్‌రెడ్డి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నగేష్, సీసీవో మల్లేశ్, సీఆర్పీలు నర్సయ్య, సురేందర్, రమేష్, రాజ్‌మహమ్మద్, శ్రావణ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎసెమ్సీ చైర్మన్లు, గుత్తేదారులు పాల్గొన్నారు.

'దళితులకిచ్చిన హామీలు నెరవేర్చడం లేదు'



కరపత్రాలు పంపిణీ చేస్తున్న రఘునాథ్

మంచిర్యాలటౌన్: దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. గడపగడపకూ బీజేపీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని 5వ వార్డు సాయికుంటలో ఇంటింటికీ వెళ్లారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు పథకం ద్వారా రూ.10లక్షలు ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇస్తామని చెప్పి మోసం చేశారని, సొంత భూమి ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఆర్థిక సాయం చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీశ్ జైన్, పట్టి వెంకటకృష్ణ, కామెర శారద, గోదారి స్వప్న, అర్జున్, కుచాడి సతీశ్, అమిరిశెట్టి రాజు, రెడ్డి మల్ల అశోక్, తరుణ్ పాల్గొన్నారు.